ChimataMusic.com

# చేరేదెటకో తెలిసి.. చేరువకాలేమని తెలిసి

**చిత్రం: ప్రేమబంధం (1976)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: C నారాయణ రెడ్డి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

mm mm mm mm

లల రారార రారర రర.. రారార రారర రారా..

mm హుహు..

చేరేదెటకో తెలిసీ.. చేరువ కాలేమని తెలిసి

చెరి సగమైనామెందుకో?? తెలిసి.. తెలిసి తెలిసి!!

కలవని తీరాల నడుమ.. కలకల సాగక యమున..

వెనుకకు తిరిగి పోయిందా?? మనువు గంగతో మానిందా??

mm mm mm mm

చేరేదెటకో తెలిసీ.. చేరువ కాలేమని తెలిసి

చెరి సగమైనామందుకే!! తెలిసి.. తెలిసి తెలిసి!!

**చరణం 1:**

జరిగిన కథలో బ్రతుకు తెరువులో.. దారికి అడ్డం తగిలావూ..

ముగిసిన కథలో మూగ బ్రతుకులో.. నా దారివి నీవై మిగిలావు..

పూచీ పూయని పున్నమలో ఎద దోచి తోడువై పిలిచావు..

గుండెలు రగిలే ఎండలలో నా నీడవు నీవై నిలిచావు!!

ఆ అ ఆ ఆ.. ఆ అ ఆ ఆ..

చేరేదెటకో తెలిసీ.. చేరువ కాలేమని తెలిసి

చెరి సగమైనామందుకే!! తెలిసి.. తెలిసి తెలిసి!!

**చరణం 2:**

తూరుపు కొండల తొలితొలి సంధ్యల వేకువ పూవు వికసిస్తుందీ..

విరిసిన పువ్వు.. కురిసిన తావి..

విరిసిన పువ్వు కురిసిన తావి..

మన హృదయాలను వెలిగిస్తుందీ..

చీకటి తెరలు తొలగిస్తుంది

ఉహుహూ.. ఉహుహు ఉహుహు..

అహహ్.. అహహ అహహ్..